# 85.అల్ బురూజ్ | సూరతుల్ బురూజ్ | 85 سُوْرَةُ الْبُرُوْجِ مَكِّيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 బురుజులు గల ఆకాశం సాక్షిగా! | వ స్సమాఇ జాతిల్ బురూజ్ (1) | وَالسَّمَآءِ ذَاتِ الۡبُرُوۡجِ ۙ‏ ① |
| 2 వాగ్దానం చేయబడివున్న రోజు సాక్షిగా! | వల్ యౌమిల్ మౌఊద్ (2) | وَالۡيَوۡمِ الۡمَوۡعُوۡدِ ۙ‏ ② |
| 3 సాక్ష్య దినం (సమావేశమైన వారి) సాక్షిగా! సమావేశమైన చోటు సాక్షిగా! | వ షాహిదివ్ వ మష్హూద్ (3) | وَشَاهِدٍ وَّمَشۡهُوۡدٍ ؕ‏ ③ |
| 4 కందకం వాళ్ళు సర్వనాశన మయ్యారు. | ఖుతిల అస్హాబుల్ ఉఖ్దూద్ (4) | قُتِلَ اَصۡحٰبُ الۡاُخۡدُوۡدِ ۙ‏ ④ |
| 5 అది ఇంధనంతో బాగా మండించబడిన అగ్ని. | అన్నారి జాతిల్ వఖూద్ (5) | النَّارِ ذَاتِ الۡوَقُوۡدِ ۙ‏ ⑤ |
| 6 ఆ సమయంలో వాళ్లు (కందకం వాళ్ళు) దాని చుట్టూ కూర్చున్నారు. | ఇజ్ హుమ్ అలైహా ఖుఊద్ (6) | اِذۡ هُمۡ عَلَيۡهَا قُعُوۡدٌ ۙ‏ ⑥ |
| 7 తాము విశ్వాసుల (ముస్లింల) పట్ల చేస్తున్న దాన్ని (తమాషాగా) తిలకిస్తూ ఉన్నారు. | వ హుమ్ అలా మా యఫ్అలూన బిల్ ముఅ్మినీన షుహూద్ (7) | وَّهُمۡ عَلٰى مَا يَفۡعَلُوۡنَ بِالۡمُؤۡمِنِيۡنَ شُهُوۡدٌ ؕ‏ ⑦ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ع / అ : అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స : 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز / జ : 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ : నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **8** ఇంతకీ ఆ విశ్వాసులు చేసిన తప్పు– వారు సర్వశక్తుడు, స్తోత్రనీయుడైన అల్లాహ్‌ను విశ్వసించటం తప్ప మరొకటికాదు. దానికే వారు ప్రతీకారం తీర్చుకున్నారు. | వమా నకమూ మిన్‌హుమ్ ఇల్లా అయ్ యుఅ్‌మినూ బిల్లాహిల్ అజీజిల్ హమీద్ (8) | وَمَا نَقَمُوا مِنْهُمْ إِلَّا أَنْ يُؤْمِنُوا بِاللَّهِ الْعَزِيزِ الْحَمِيدِ (8) |
| **9** మరి వాస్తవానికి భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి (కూడా) ఆయనే. మరి అల్లాహ్ అన్నింటికీ సాక్షిగా ఉన్నాడు. | అల్లజీ లహూ ముల్‌కు స్సమావాతి వల్ అర్‌ద్వ్. వల్లాహు అలా కల్లి షైఇన్ షహీద్ (9) | الَّذِي لَهُ مُلْكُ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ (9) |
| **10** ఎవరయితే విశ్వసించిన పురుషులను, విశ్వసించిన స్త్రీలను వేధించి (కనీసం) పశ్చాత్తాపం (కూడా) చెందలేదో వారి కొరకు నరక యాతన సిద్ధంగా ఉంది, దహించి వేసే యాతన కూడా ఉంది. | ఇన్నల్లజీన ఫతనుల్ ముఅ్‌మినీన వల్ ముఅ్‌మినాతి త్సుమ్మ లమ్ యతూబూ ఫ లహుమ్ అజాబు జహన్నమ వ లహుమ్ అజాబుల్ హరీక్ (10) | إِنَّ الَّذِينَ فَتَنُوا الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ ثُمَّ لَمْ يَتُوبُوا فَلَهُمْ عَذَابُ جَهَنَّمَ وَلَهُمْ عَذَابُ الْحَرِيقِ (10) |
| **11** అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసేవారి కోసం క్రింద కాలువలు ప్రవహించే తోటలు ఉన్నాయి. ఇదే గొప్ప విజయం. | ఇన్నల్లజీన ఆమనూ వ అమిలు స్స్వాలిహాతి లహుమ్ జన్నాతున్ తజ్రీ మిన్ తహ్‌తిహల్ అన్‌హార్. జాలికల్ ఫౌజుల్ కబీర్ (11) | إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ جَنَّاتٌ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ ۚ ذَٰلِكَ الْفَوْزُ الْكَبِيرُ (11) |
| **12** నిశ్చయంగా నీ ప్రభువు పట్టు చాలా కఠినమైనది. | ఇన్న బత్ష రబ్బిక ల షదీద్ (12) | إِنَّ بَطْشَ رَبِّكَ لَشَدِيدٌ (12) |
| **13** ఆయనే తొలిసారి పుట్టిస్తున్నాడు. మలిసారి ప్రభవింపజేసేవాడు కూడా ఆయనే. | ఇన్నహూ హువ యుబ్‌దిఉ వ యుఈద్ (13) | إِنَّهُ هُوَ يُبْدِئُ وَيُعِيدُ (13) |
| **14** ఆయనే అపారంగా క్షమించేవాడు, అమితంగా ప్రేమించేవాడు. | వ హువల్ గఫూరుల్ వదూద్ (14) | وَهُوَ الْغَفُورُ الْوَدُودُ (14) |
| **15** పీఠాధిపతి, ఘనత గలవాడు. | జుల్ అర్షిల్ మజీద్ (15) | ذُو الْعَرْشِ الْمَجِيدُ (15) |
| **16** తలచుకున్న దాన్ని చేసితీరేవాడు. | ఫఅ్ఆలు ల్లిమా యురీద్ (16) | فَعَّالٌ لِمَا يُرِيدُ (16) |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ఼ా అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ఼ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా.., కా' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ఼ూఁ...అగ఼ూఁ... అన్నట్లు; గ఼టర్ గ఼ూఁ... అన్న పావురపు కూతలోని గ఼ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **17** సైనిక దళాల సంగతిగాని నీకు చేరిందా? | హల్ అతాక హ఼దీథుల్ జునూద్ (17) | هَلْ أَتٰىكَ حَدِيْثُ الْجُنُوْدِ ﴿١٧﴾ |
| **18** (అనగా) ఫిరౌను మరియు సమూదు (దళాలు). | ఫిర్ఔన వ థమూద్ (18) | فِرْعَوْنَ وَثَمُوْدَ ﴿١٨﴾ |
| **19** కాని(ఈ) తిరస్కారులు మాత్రం ధిక్కార వైఖరిలోనే పడి ఉన్నారు. | బలి ల్లజీన కఫరూ ఫీ తక్జీబ్ (19) | بَلِ الَّذِيْنَ كَفَرُوْا فِيْ تَكْذِيْبٍ ﴿١٩﴾ |
| **20** అల్లాహ్ కూడా వాళ్లను అన్ని వైపుల నుండీ చుట్టుముట్టాడు. | వల్లాహు మివ్ వరాఇహిమ్ ముహీ఼త్ (20) | وَّاللّٰهُ مِنْ وَّرَآئِهِمْ مُّحِيْطٌ ﴿٢٠﴾ |
| **21** కాదు..., అసలు ఈ ఖుర్ఆన్ మహిమాన్వితమైనది. | బల్ హువ ఖుర్ఆనుమ్ మజీద్ (21) | بَلْ هُوَ قُرْاٰنٌ مَّجِيْدٌ ﴿٢١﴾ |
| **22** సురక్షిత ఫలకంలో (లిఖితమై ఉంది). | ఫీ లౌహి఼మ్ మహ్ఫూజ్ (22) | فِيْ لَوْحٍ مَّحْفُوْظٍ ﴿٢٢﴾ |